
నమస్తే తెలంగాణ

పెద్దపల్లి

వాతావరణం
గరిష్ఠం 31.2°
కనిష్ఠం 13.8°

మంగళవారం 2, జనవరి 2018 | ntnews.com ntpdpl.com | పేజీలు : 16



'24గంటలు' సక్సెస్

- వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా
- అధికారికంగా విజయవంతం
- పర్యవేక్షిస్తున్న అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉమ్మడి జిల్లా రైతులు
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు

వ్యవసాయానికి 'నిరంతర విద్యుత్ సరఫరా' ఉమ్మడి జిల్లాలో సక్సెస్ అయింది. రాష్ట్ర సర్కారు ఆదేశాల మేరకు గత శుక్రవారం తెల్లవారుజామున 4గంటల నుంచే విద్యుత్ సంస్థ ట్రయల్ రన్ చేయగా, సోమవారం నుంచి అధికారికంగా కరెంట్ ఇస్తున్నది. ఎక్కడా ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా 24గంటలూ విద్యుత్ అందిస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. కేసీఆర్ సార్ తమ బతుకుల్లో వెలుగులు నింపిన దేవుడని కొనియాడుతున్నారు.

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

వివరాలు 9లో



మానకొండూర్ రూరల్: సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతు సమన్వయ సమితి నాయకులు



కల్వచర్ల బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయం

.. 3లో

- 24గంటల కరెంట్ చారిత్రాత్మక నిర్ణయం
- అన్నదాత అభివృద్ధికి సీఎం కృషి అనిర్వచనీయం
- తెలంగాణ సస్యశ్యామలమే మా లక్ష్యం
- ప్రజాసమస్యలు పరిష్కరించేందుకే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు
- ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్
- లొంకకేసారంలో 'మన ఊరు-మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి హాజరు
- మంథనిలో గుండా నాగరాజు విగ్రహావిష్కరణ

రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయమనీ, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో 24గంటల విద్యుత్ అందించడం చారిత్రాత్మకమని ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం మంథని నియోజకవర్గంలో పర్యటించిన ఆయన, రామగిరి మండలం లొంకకేసారంలో 'మన ఊరు-మన ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని, మంథనిలో గుండా నాగరాజు విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయా చోట్ల మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నదాతల అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అనిర్వచనీయమని కొనియాడారు.

- మంథని, నమస్తే తెలంగాణ/కమాన్‌పూర్/రామగిరి

అధ్యయనానికి అధికారులు!

- నూతన, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కోసం ఇజ్రాయిల్‌కు..
- రాష్ట్రవ్యాప్తంగా వెయ్యిమందిని పంపించాలని ప్రభుత్వం నిర్ణయం
- తాజాగా ఉత్తర్వులు
- జిల్లా నుంచి 25 మందికి అవకాశం
- ఈ నెల మూడో వారంలోనే పయనం



.. 13లో

సేద్యంలో కొత్త ఒరవడులతో ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్న ఇజ్రాయిల్‌కు మన వ్యవసాయ అధికారులకు పంపి అధ్యయనం చేయించేందుకు రాష్ట్ర సర్కారు కసరత్తు చేస్తున్నది. ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి మందిని ఎంపిక చేయగా, జిల్లా నుంచి 25 మంది అగ్రి, హార్టి కల్చర్ అధికారులకు అవకాశం కల్పించింది. ఈ నెల మూడో వారంలోనే పర్యటనకు వెళ్లనుండగా, ఇప్పటికే పయనానికి ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిసింది.

- కమాన్‌పూర్

'నూతనో'త్సాహం!

- అంబరాన్నంటిన కొత్త సంవత్సర వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- మంత్రి ఈటలకు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు
- ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు, నాయకులు
- భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు

వివరాలు 16లో



కమిషనరేట్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న సీపీ, సిబ్బంది



పెద్దపల్లి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న సీఐ మహేశ్



కొలనూర్‌లో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ / పెద్దపల్లి టౌన్ / ఎలిగేడు / సుల్తానాబాద్ రూరల్ / కాల్వశ్రీరాంపూర్ / ధర్మారం / ఓదెల : నియోజకవర్గంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత 2018 కొత్త సంవత్సరం వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పెద్దపల్లి ఏసీపీ హబీబ్ ఖాన్ ఆధ్వర్యంలో డివిజన్ సీఐలు, ఎస్ఐలు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత ఎమ్మెల్యే నూతన సంవత్సరం కేక్ కట్ చేశారు. పెద్దపల్లి బస్‌స్టాండ్ చౌరస్తాలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా, డివిజన్ అధికారులు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్‌లోపాటు సీనియర్ నాయకులు, టీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ కొయ్యడ సతీశ్‌గౌడ్, నాయకులు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి శ్రీమాన్, సీనియర్ నాయకులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ ఈర్ల కొమురయ్య, పలువురు నాయకులు, మనస్సు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్‌తో పాటు సభ్యులు కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఐ ఎడ్ల మహేశ్ నూతన సంవత్సర కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ధర్మారంలోని ఎబ్రోన్ చర్చిలో పాస్టర్ థామస్ ప్రత్యేక ప్రార్థనలు చేసి కొత్త సంవత్సరం గొప్పతనం గురించి వివరించారు. జీసస్ మెర్సీ ఫుల్ హోం చర్చిలో ఎంపీటీసీ బొల్లి స్వామి కేక్ కట్ చేశారు. మెగిద్దో చర్చిలో పాస్టర్ జాన్ నెల్సన్ ప్రార్థనలు చేశారు. ధర్మారంలోని శ్రీరామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మారంలోని ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో మహిళలు కిట్టీ పార్టీ నిర్వహించి కేక్ కోసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఓదెల, కొలనూర్ గ్రామాల్లో సర్పంచ్‌లు ఆకుల మహేందర్, ఖైరున్నీసాలు కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లను పంచారు. ఆయా గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, జడ్పీటీసీ లంక సదయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రాచకట్ల స్వామి, తిర్రి తిరుపతి గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఐటెక్ శ్రీనివాస్, విజయేందర్, ప్రభాకర్, ప్రసాద్, ఖలీల్, రోఫ్, మల్లేశం, దేవనంది శ్రీను, కమల్‌గుప్తా, తిరుమల్, లింగమూర్తి, విశ్వనాథ్, రాజు, చంద్రమౌళి, తిరుపతి, పిట్ట రవి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, జర్నలిస్టుల సంఘ నాయకుడు ముత్యాల నర్సయ్య, ఉపసర్పంచ్ తీర్థాల వీరన్న, బైరి రవిగౌడ్, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





పెద్దపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు



ధర్మారంలో భక్తుల పూజలు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ధర్మారంలో చర్చ్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ స్వామి




ధర్మారంలో కేక్ కట్ చేస్తున్న వైశ్య సంఘం మహిళలు



ఓదెల పంచాయతీ వద్ద కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ మహేందర్



కాల్వశ్రీరాంపూర్‌లో సంబరాలు



సుల్తానాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

సినిమాలు

పెద్దపల్లి

శ్రీనివాస	ఎంసీఏ
సంగీత	హలో

గోదావరిఖని

రాజేశ్	మహానుభావుడు
శ్రీనివాస	టైగర్
న్యూ అశోక	ఎంసీఏ
ఊర్వశి	హలో

కమాన్‌పూర్

వెంకటేశ్వర	హలో

పెద్దపల్లి

ntnews.com ntpdpl.com

టీజేవైఎఫ్ కన్వీనర్‌గా దిలీప్



నియామక పత్రం అందుకుంటున్న గాండ్ల దిలీప్

పెద్దపల్లి టౌన్ : తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య పెద్దపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా గాండ్ల దిలీప్‌ను నియమిస్తూ జిల్లా కన్వీనర్ బొగ్గుల సాయికృష్ణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం దిలీప్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా కో-కన్వీనర్ గండు కృష్ణమూర్తి, నాయకులు సాయికృష్ణ, సాయికిషోర్, మున్నా, చింటు తదితరులు ఉన్నారు.

కిసాన్‌మోర్చా కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్



పెద్దపల్లి రూరల్ : భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా మండలంలోని మారేడుగొండ గ్రామానికి చెందిన సిరిసేటి శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి ఉచిత మధ్యాహ్న భోజనం

జూలపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రెండు నెలల పాటు నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రఘువీర్‌సింగ్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాదరావులు కలిసి విద్యార్థులకు ఉచిత భోజనం వడ్డిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు సమావేశం కానున్నారని రఘువీర్‌సింగ్ తెలిపారు.

నేటి నుంచి భూ రికార్డుల గ్రామ సభలు

సుల్తానాబాద్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా మంగళవారం నుంచి ఈ నెల 12 వరకు మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో అంతిమ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అంబటి రజిత పేర్కొన్నారు. పది రోజుల పాటు నిర్వహించే మహాసభలు జనవరి 2న దుబ్బపేట, రేబ్బల్‌దేవ్‌పల్లి, 3న కాట్నపల్లి, నీరుకుళ్ల, 4న ఐతరాజ్‌పల్లి, సుద్దాల, 5న తొగర్రాయి, చిన్నబొంకూర్, 6న చిన్నకల్వల, కనుకుల, 7న మంచరామి, గట్టెపల్లి, 8న రేగడిమద్దికుంట, కొదురుపాక, 9న భూపతిపూర్, కదంబాపూర్, 10న పూసాల, గొల్లపల్లి, 11న గర్రెపల్లి, మియాపూర్, 12న సుల్తానాబాద్‌లో అంతిమ మహసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలను విజయవంతం చేయాడానికి అందరూ సహకరించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, సవరణదారులు 9 గంటలకు ఆయా సెంటర్లకు చేరుకోవాలని కోరారు.

ధర్మారం : మండలంలో ఈ నెల 2 నుంచి 6 వరకు రెవెన్యూ గ్రామాల్లో ప్రత్యేక భూ రికార్డుల ప్రక్షాళన గ్రామ సభలు జరుగుతాయని తహసీల్దార్ కేవై ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2న కమ్మర్‌ఖాన్‌పేట, నర్సింగాపూర్, పైడిచింతపల్లి, కానంపల్లి, 3న పత్తిపాక, కొత్తూరు, బొట్లవనపర్తి, దొంగతుర్తి, 4న కటికెనపల్లి, ఖిలావనపర్తి, 5న మల్లాపూర్, చామనపల్లి, రచ్చపల్లి, సాయంపేట, 6న బొమ్మారెడ్డిపల్లి, నందిమేడారం గ్రామాల్లో సభలు జరుగుతాయని వివరించారు. ఇదివరకు నిర్వహించిన సభల్లో 1-బీ నమూనా పత్రాలను పంపిణీ చేయగా రైతులు తమ భూముల వివరాలను ఇచ్చారన్నారు. ఈ క్రమంలో రైతులు ఇచ్చిన సమాచార ప్రకారం తిరిగి అదే 1-బి నమూన పత్రాలపై సంతకాలు తీసుకునేందుకు ఈ సభలు నిర్వహిస్తున్నట్లు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రసాద్ కోరారు.

ఎలిగేడు : భూ రికార్డుల ప్రక్షాళన శుద్ధీ గ్రామసభల్లో వచ్చిన రైతుల దరఖాస్తులను పరిష్కరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు మంగళవారం నుంచి 6వ తేదీ వరకు మండలంలో రెవెన్యూ గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ఆర్. సురేశ్ సోమవారం తెలిపారు. 2న నర్సాపూర్, లోకపేట, 3న శివపల్లి, ధూళికట్ట, 4న సుల్తాన్‌పూర్, ముప్పిరితోట, 5న బురహాన్‌మియాపేట, ర్యాకల్‌దేవుపల్లి, 6న ఎలిగేడు, లాలపల్లిలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో పహాణీలు, 1బీ పత్రాలు చదివి వినిపించి ఏమైనా అభ్యంతరాలున్నట్లయితే స్వీకరించనున్నట్లు తహసీల్దార్ సురేశ్ పేర్కొన్నారు.

రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయం

- ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు
- ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్
- లొంకకేసారంలో 'మన ఊరు-మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి హాజరు
- మంథనిలో గుండా నాగరాజు విగ్రహావిష్కరణ



లొంకకేసారంలో పర్యటిస్తున్న మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పుట్ట మధు



ఐమాక్స్ లైట్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఈటల రాజేందర్

రామగిరి / కమాన్‌పూర్ : రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయమని, అన్నదాతల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో 24గంటల విద్యుత్ అందించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కమాన్‌పూర్ ఉమ్మడి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధి లొంకకేసారం గ్రామంలో మంథని ఎమ్మెల్యే పుట్ట మధు చేపట్టిన 'మన ఊరు–మన ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ రంగానికి నిరంతరంగా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయనున్న ఫీడర్‌ను ఆయన ఆన్ చేశారు. ఈ సందర్భంగా కల్వచర్ల పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కరెంట్ కోతలు, రాత్రి వేళ విద్యుత్ సరఫరాలతో పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లిన ఎందరో రైతులు కరెంట్ షాక్, విష పురుగుల కాటుకు బలై, విద్యుత్ కోతలతో పంటలు సక్రమంగా పండక ఆత్మహత్యలు చేసుకున్న అనేక సంఘటనలున్నాయన్నారు. స్వరాష్ట్రంలో అలాంటి పరిస్థితులు రాకూడదనే సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయడమేనన్నారు. అలాగే తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. 2018 జూన్ నాటికి తుపాకుల గూడెం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులను పూర్తి చేసి మొదటి దఫాలో ఏడు జిల్లాలను సస్యశ్యామలం చేయనున్నారన్నారు. త్వరితగతిన తెలంగాణలోని మిగతా జిల్లాలనూ సస్యశ్యామలం చేస్తామన్నారు. రాబోయే ఖరీఫ్ నుంచి రైతులకు పెట్టుబడి కోసం ఏడాదికి ఎకరాకు ₹8 వేలను అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయాన్ని ఓ పండుగలా చేసేందుకు, రైతన్నల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి మాటల్లో చెప్పలేనిదన్నారు. మంథని నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి, ఈ ప్రాంత అభివృద్ధికి సర్కారు కొండంత అండగా ఉందన్నారు. 'మన ఊరు – మన ఎమ్మెల్యే' అనే బృహత్తర కార్యక్రమాన్ని రెండో విడతగా చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని, నియోజకవర్గంలోని టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండలాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కలిసి పని చేయాలని సూచించారు.

సంక్షేమం - అభివృద్ధి నా రెండు కళ్లు..: పుట్ట మధు

నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం – పల్లెల అభివృద్ధి తన రెండు కళ్లలాంటివని ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. పేదింటి బిడ్డగా పుట్టిన తనను నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, తన జీవితం ప్రజలకే అంకితమన్నారు. 2015 జనవరి 1న 'మన ఊరు – మన ఎమ్మెల్యే' కార్యక్రమం ద్వారా ఊరూరు తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నానన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే, వాటిని పరిష్కరించేందు కోసం మరోమారు కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. నియోజకవర్గ కేంద్రంలోనే ఉంటూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నట్లు చెప్పారు. తన తల్లి పుట్ట లింగమ్మ పేరిట ఏర్పాటు చేసిన చారిటబుల్ ట్రస్టు ద్వారా ఏడు జూనియర్ కళాశాలలు, రెండు డిగ్రీ కళాశాలలతో పాటు ముత్తారం మండలంలోని మోడల్ కళాశాల విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్టు పేర్కొన్నారు. అలాగే మర్నిలో 200 మంది పేద కుటుంబాలకు చెందిన వారికి సామూహిక వివాహ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి, కమాన్‌పూర్ మండలాల టీఆర్ఎస్ అధ్యక్షులు పూదరి సత్యనారాయణ, పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రేండ్ల అశోక్, మంథని సర్పంచ్ పుట్ట శైలజ, ఎంపీపీలు ఇనగంటి ప్రేమలత, వేగోలపు కమల, అత్తె చంద్రమౌళి, జడ్పీటీసీలు మేకల సంపత్ యాదవ్, నాయకులు కర్రు నాగయ్య, చల్లా నారాయణరెడ్డి, కమాన్‌పూర్ ఉమ్మడి మండలం మాజీ అధ్యక్షులు దాసరి రాజలింగు, సైండ్ల తిరుపతి, రాజు, మల్యాల మోహన్, బొంకూరి పోశం, మల్యాల గణపతి, కొట్టె రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

ఎలిగేడు : తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎలిగేడు మండలానికి చెందిన పలువురు టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం పెద్దపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రస్తుత రబీలో ఎస్సారెస్పీ ద్వారా రైతులకు సాగునీరు అందిస్తుందన్నారు. రైతులు ఎస్సారెస్పీ కాలువలను ధ్వంసం చేయకుండా సాగునీరును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతులకు ముందస్తు పెట్టుబడిగా ఎకరానికి రెండు పంటలకు రూ. 8 వేల చొప్పున చెల్లించనుందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం నుంచి రైతులకు 24 గంటల కరెంట్‌ను సరఫరా చేస్తుందన్నారు. రైతులు మనోధైర్యంతో ముందుకు సాగి తెలంగాణ ప్రభుత్వానికి అండదండగా ఉంటూ అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తానిపర్తి మోహన్‌రావు, సర్పంచులు మండిగ రాజనర్సయ్య, పెద్ది అనిత సమ్మయ్య, ఉప సర్పంచ్ పలుమారు రాజకొమురయ్య యాదవ్, నాయకులు న్యాతరి పోచాలు, రామస్వామి ఉన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కార్పొరేషన్ ఏర్పాటుతో అభివృద్ధి

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : నిరుపేద బీసీ సామాజిక వర్గం అభివృద్ధి కోసం ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పేర్కొన్నారు. రాష్ట్ర రాజువులు బెందలి వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం నాయకులు హైదరాబాద్‌లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ.. రానున్న కాలంలో సామాజికవర్గం ఆర్థికంగా ఎదుగుదలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ సహకారంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళతానన్నారు. సమావేశంలో రాజువులు బెందలి సామాజిక వర్గానికి చెందిన నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర రాజువులు బెందలి వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కిషన్‌రెడ్డి, రాష్ట్ర రాజువులు బెందలి వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్

అమరుల త్యాగాలు వృథా కావు

- ఉద్యమానికి ఊపిరి ఊదిన యోధుడు గుండా నాగరాజు
- మంత్రి ఈటల రాజేందర్
- మంథనిలో విగ్రహావిష్కరణ



గుండా నాగరాజు విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి ఈటల

మంథని, నమస్తే తెలంగాణ : 'ఒక నాటి నిర్బంధానికి వ్యతిరేకంగా.. అణచివేతకు వ్యతిరేకంగా.. తెలంగాణ ఆత్మగౌరవం మీద జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా.. మంథని నియోజకవర్గంలో ఉద్యమకారులపై అనేక నిర్బంధాలు కొనసాగుతున్నా ఇక్కడ ధైర్యంగా 'నేనున్నా'.. అంటూ ఎదురు నిలబడి మంథనిలో తెలంగాణ ఉద్యమానికి ఊపిర్లూదిన యోధుడు తెలంగాణ అమరవీరుడు గుండా నాగరాజు'.. అని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ కొనియాడారు. మంథనిలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గుండా నాగరాజు విగ్రహాన్ని ఎమ్మెల్యే పుట్ట మధుతో కలిసి సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో మంథని నుంచి ఫోన్ వచ్చిందంటేనే ఎవరిపైనో కేసు పెట్టారని.. అరెస్టు చేశారని.. జైలుకు పంపారని.. దాడి చేశారనే ఫోన్లే వచ్చేవన్నారు. అలాంటి సమయంలో నాగరాజు టీఆర్ఎస్ జెండా ఎత్తుకొని మంథనిలోని గడపగడపనూ కదిలించాడన్నారు. ఈ క్రమంలో ఉద్యమ నేత కేసీఆర్ మంథని పర్యటనకు వచ్చి వెళ్లిన తర్వాత 'జై తెలంగాణ' అంటూ నినాదాలు చేస్తూ ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. తెలంగాణ వస్తే మంథని బాగుపడుతుందనీ, తన కరీంనగర్ జిల్లా మరింత అభివృద్ధి అవుతుందని నాగరాజు కలలు కన్నాడన్నారు. ఈ గడ్డపై పుట్టిన మట్టి బిడ్డ నాగరాజు విగ్రహాన్ని పెట్టుకోవడం మన ఆత్మాభిమానాన్ని మనం నిలుపుకోవడమేనన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది యువకిశోరాలు ఒక నాటి నిర్బంధానికి వ్యతిరేకంగా తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా సమర్పించారని కొనియాడారు. అలాంటి అమరవీరుల సాక్షిగా ఏ ఉద్యమానికైతే కేంద్ర బిందువుగా నిలిచిన మంథని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రేపటి రోజు తెలంగాణలో ఆకలి కేకలు లేకుండా.. తెలంగాణ గడ్డపై ప్రజల కళ్లల్లో కన్నీళ్లు లేకుండా.. ఆత్మహత్యలు లేకుండా.. అమరవీరు అమరత్వం వృథా పోకుండా బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతీ ఒక్కరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములం కావడమే అమరులకు అర్పించే నిజమైన నివాళి అన్నారు.



విగ్రహం వద్ద విలపిస్తున్న నాగరాజు తల్లి లక్ష్మి

కన్నీరు మున్నీరైన నాగరాజు తల్లి..

తెలంగాణ అమరుడు గుండా నాగరాజు విగ్రహాన్ని మంత్రి ఈటల రాజేందర్ ఆవిష్కరిస్తున్న సందర్భంగా బస్టాండ్ ఎదురుగా గల రోడ్డు ఒక్కసారిగా ఉద్విగ్నంగా మారింది. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న వారంతా 'గుండా నాగరాజు అమర్ హై' అంటూ నినదించడంతో ఒక్కసారిగా ఆ నినాదం మార్మోగింది. నాగరాజు విగ్రహావిష్కరణ కోసం విగ్రహం వద్దకు చేరుకున్న నాగరాజు తల్లి గుండా లక్ష్మి ఒక్కసారిగా తన కుమారుడిని తలుచుకొని కన్నీరుమున్నీరుగా విలపించింది. విగ్రహ తెర తీయకముందే మంత్రి ఈటల, ఎమ్మెల్యే పుట్ట మధుపై పడి గుండెలవిసేలా ఏడ్చింది. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా ఉద్విగ్నంగా మారింది. విగ్రహ తెర తీసిన తర్వాత ఆమె మరింతగా విలపించడం అందర్నీ కంట తడి పెట్టించింది. ఉద్యమం జరుగుతున్న సమయంలో నాగరాజు ఉద్యమించిన తీరు ఒక్కసారిగా అందరికీ గుర్తు చేసింది. నాగరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై మంత్రి ఈటలతో పాటు పలువురు ఎమ్మెల్యే పుట్ట మధు, సర్పంచ్ పుట్ట శైలజలను అభినందించారు.

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x})$ = $\frac{\textit{sum of the observations}}{\textit{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where** $N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = N = Σf_i

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is M. D = $\frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x}$ = A+ C$\left[\frac{\Sigma f_i d_i}{N}\right]$ = 25+ 10$\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. = $\frac{1}{N}\sum_{i=1}^{5} f_i \mid x_i - \bar{x}\mid$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL
MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30 - 40	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

N = 50, $\Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance = $\sigma^2 = c^2\left[\frac{\Sigma f_i d_i^2}{N} - \left(\frac{\Sigma f_i d_i}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: N= Σf_i = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma f_i(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0 - 10	10 - 20	20 - 30	30 - 40	40 - 50	50 - 60	60 - 70
Num- suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ – $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ – డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ – $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**




6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్క్యూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)

1 మార్కు ప్రశ్నలు

1. క్రైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోపాస్ఫొరిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం వాయుకోశ గోణులు	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు


1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)



2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్వక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

సీపీఎస్ రద్దు సీఎం దృష్టికి తీసుకెళ్తా

■ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్

కలెక్టరేట్ : ప్రభుత్వ ఉపాధ్యాయుల కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు విషయం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా క్యాలెండర్‌ను ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర చాలా ముఖ్యమని పేర్కొన్నారు. పదేళ్లుగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దేశభక్తిని, నైతిక విలువలను పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి ఫలితంగా గత రెండేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. బంగారు తెలంగాణ సాధనలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు బొట్ల రామస్వామి, గన్నమనేని రంగారావు, పాకాల విజయేందర్‌రెడ్డి, గుండవేని జగన్, నిమ్మల రేవతి, తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ జాడి శ్రీనివాస్, ప్రతినిధులు ఎరవెల్లి విఠల్‌రావు, దుగ్యాల శ్రీనివాస్‌రావు, కటకం శ్రీనివాస్, కర్రె అనిల్‌కుమార్, కాంరెడ్డి రాజిరెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, నూతి మల్లన్న, వ్యాళ్ల రాజేందర్‌రెడ్డి, జక్కుల శ్రీదేవి, శ్రవణ్‌కుమార్, శ్రీనివాసరావు, దశరథ్‌రెడ్డి, సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అధికారులతో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సమావేశం

కలెక్టరేట్ : కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా అధికారులతో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్వీ కర్ణన్ సమావేశం కానున్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న ఆర్వీ కర్ణన్ నేరుగా పెద్దపల్లికి చేరుకుని ఉదయం 10 గంటలకు కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం 11 గంటలకు జరిగే భూ సేకరణ, నీటిపారుదల శాఖలపై ఇన్‌చార్జి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొననున్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు పదోన్నతి


మార్కొండ కిషన్

ధర్మారం : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ మార్కొండ కిషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ (ఏఎస్‌ఐ)గా పదోన్నతి లభించింది. ఈ మేరకు డీజీపీ ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీపీ కమలాహసన్ రెడ్డి సోమవారం ఉత్వర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన కిషన్ 1985లో హెడ్‌కానిస్టేబుల్ (పీసీ నెంబర్: 1,504)గా నియమితులైనారు. ఆయన మొట్ట మొదటి సారిగా గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించారు. అనంతరం ఆయన ధర్మారం, ముస్తాబాద్, కరీంనగర్ ట్రాఫిక్, టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించారు. 1991 నుంచి 1995 వరదాకా ధర్మారం పోలీస్ స్టేషన్‌లో పీసీగా పని చేశారు. కరీంనగర్ రూరల్‌లో పీఎస్‌లో పని చేస్తుండగా 2012లో హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించింది. అనంతరం ఆయన అక్కడి నుంచి మళ్లీ ధర్మారం పీఎస్‌కు హెచ్‌సీ హోదాలో బదిలీపై రాగా సంవత్సరంన్నర నుంచి ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో కిషన్‌కు హెచ్‌సీ నుంచి ఏఎస్‌ఐగా పదోన్నతి లభించింది. కిషన్ పదోన్నతి పొందడంపై ఎస్‌ఐ కోట బాబురావు, ఏఎస్‌ఐ సయ్యద్ అమ్జద్, తోటి హెచ్‌సీలు నీలు నాయక్, లక్ష్మీరాజం, పీసీలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సంస్కృతికి ప్రభుత్వం పెద్దపీట

■ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మి

ఎలిగేడు : తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తుందని ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కోలాటంలో 100 మంది గత నెల రోజులుగా శిక్షణ పొందిన యువతులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. శిక్షణ పొందిన కోలాట యువతులు తెలంగాణ సంస్కృతి ప్రాభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ కవులు, కళాకారులు, గ్రామాలాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కవ్వంపల్లి దుర్గయ్య, కప్పల ప్రవీణ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీమాతో ఎంతో ధీమా

■ రూ. 50 లక్షల చెక్కు అందజేత


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఇన్సూరెన్స్ ప్రతినిధులు

సుల్తానాబాద్ : ప్రతివ్యక్తి తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని, అప్పుడే ధీమా ఉండవచ్చని ఇన్సూరెన్స్ ప్రతినిధి శరత్‌కుమార్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన జక్కం హరికుమార్(34) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడి భార్య జక్కం శ్రీవాణికి రూ. 50 లక్షల చెక్కును మ్యాక్స్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు సోమవారం సుల్తానాబాద్‌లో అందజేశారు. మృతుడు హరికుమార్ మ్యాక్స్ ఇన్సూరెన్స్‌లో ప్రమాద బీమా పాలసీ తీసుకోవడంతో ఆయన కుటుంబానికి బీమా డబ్బు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ హెడ్ శరత్‌కుమార్, ఏడీఎం పెండ్యాల శ్రీనివాస్, మెరుగు రాజశేఖర్, జక్కం రాయమల్లు, జక్కం అనిల్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

31లోగా బకాయిలు చెల్లించాలి

■ ఎలిగేడు ఎస్‌బీఐ మేనేజర్ కిషోర్ నాగ్

ఎలిగేడు : ఎలిగేడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో దీర్ఘకాలిక, పంట రుణాలు పొందిన రైతులు, పారిశ్రామికులు ఈ నెల 31లోగా వన్‌టైం సెటిల్‌మెంట్ కింద రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని ఎలిగేడు ఎస్‌బీఐ మేనేజర్ అనంత కిషోర్ నాగ్ సూచించారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేనేజర్ మాట్లాడారు. ఎలిగేడు బ్యాంకు పరిధిలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు రూ. 3 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు రూ. 20 లక్షల వరకు ఉన్న వారు ఈ నెల 31లోగా అసలు చెల్లిస్తే వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. ఎలిగేడు బ్యాంకు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, కార్పొరేషన్ రుణాలు, స్వశక్తి సంఘాల రుణాలు, వ్యవసాయ రుణాలు, పారిశ్రామిక రుణాలు రూ. 3 కోట్ల వరకు పేరుకుపోయాయని చెప్పారు. ఈ నెల 31 వరకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాల పెండింగ్ దారులు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద డబ్బు చెల్లిస్తే వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. వన్‌టైం సెటిల్‌మెంట్ కింద 10శాతం మొదటి సారిగా చెల్లించాలని, మిగిలిన మొత్తాన్ని 30 రోజుల్లోగా చెల్లిస్తేనే వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. ఆయన వెంట ఎస్‌బీఐ ఫీల్డ్ అసిస్టెంట్ సృజన్, బ్యాంకు సిబ్బంది రాములు, సతీశ్ తదితరులున్నారు.

పేదలకు అండగా ఉండాలి

సుల్తానాబాద్ : పేదలకు అండగా ఉండాలని సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ ఐల రమేశ్ సూచించారు. కొత్త సంవత్సర ప్రారంభం సందర్భంగా సోమవారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని కోరారు. చెద్దర్లు పంపిణీకి సహకరించిన వినాయక లింగమూర్తిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అనంతరం కొత్త సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ఆడెపు అంబదాసు, నాయకులు పెగడ చందు, ఆడెపు శ్రీనివాస్, తుమ్మ రాజ్‌కుమార్, బొల్లి నగేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ ఐల రమేశ్

మంథని
ntnews.com ntpdpl.com

సేవలు మరింత చేరువ చేసేందుకే..

- నియోజకవర్గ కేంద్రాల్లో క్యాంపు కార్యాలయం
- సమస్యల పరిష్కారానికి అదే కేంద్ర బిందువు
- రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్
- మంథనిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్,ఎమ్మెల్యే మధు, తదితరులు

మంథని, నమస్తే తెలంగాణ: ప్రజలకు సేవలను మరింత చేరువ చేసేందుకే రాష్ట్రంలోని అన్ని శాసన సభ నియోజకవర్గాల్లో క్యాంపు కార్యాలయ, నివాస భవనాలను నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణం లో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, నివాస భవనాన్ని ఆయన మంథని ఎమ్మెల్యే పుట్ట మధుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం, అధికారిక సేవలను మరింత చేరువ చేసేందుకే అనేక ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. ఇందులో భాగంగానే ప్రతీ నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించుకునేందుకు శాసనసభ్యుడి కార్యాలయం, నివాస గృహాన్ని నిర్మించి ఇస్తున్నదన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మంథనిలో నిర్మించిన ఈ కార్యాలయం నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా.. ఎవరికి కష్టమొచ్చినా.. ఎవరికి ఆకలైనా.. ఆ ఆకలిని, అవసరాలని తీర్చగలిగే విధంగా ఇక్కడ నుంచి సేవలందాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయమే కేంద్ర బిందువు కావాలన్నారు. ఉమ్మడి కరీంగనర్ జిల్లాలోని 13 నియోజకవర్గాల్లో మంథని క్యాంపు కార్యాలయం పూర్తి కావడం ఆ ఇంటిలోకి మంథని ఎమ్మెల్యే పుట్ట మధు-శైలజ దంపతులు ప్రవేశం చేయడం శుభ సూచకమన్నారు.



గదులను పరిశీలిస్తూ ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న మంత్రి

అదనపు తరగతి గదుల ప్రారంభం

పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో రూ. 90 లక్షలతో నిర్మించిన 6 అదనపు తరగతి గదులు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో రూ. కోటితో నిర్మించిన అదనపు తరగతి గదులను రాష్ట్ర ఆర్థిక పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ మంథని ఎమ్మెల్యే పుట్ట మధుతో కలిసి ప్రారంభించారు. బాలుర జూనియర్ కళాశాల వద్ద మంత్రి ఈటల రాజేందర్ ప్రత్యేకంగా ఒక మొక్కను నాటారు. దాదాపుగా రూ. 2 కోట్లతో మంథనిలోని రెండు కళాశాలల్లో నిర్మించిన 12 అదనపు తరగతి గదులు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మంత్రికి విద్యార్థినులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు గాంధీ చౌక్‌లో గణేశ్ ఉత్సవ సమితి భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ మంథని పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు మంత్రి ఈటల రాజేందర్‌ను కలిసి మొరపెట్టుకున్నారు. సమస్యలను సావధానంగా విన్న మంత్రి,సీఎం దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు.





బాలికల జూనియర్ కళాశాల తగరగతి గదులను ప్రారంభించి, మాట్లాడుతున్న మంత్రి ఈటల

క్యాలెండర్ ఆవిష్కరణ..

టీఆర్ఎస్ మంథని మైనార్టీ నాయకులు ముద్రించిన 2018 క్యాలెండర్‌ను రాష్ట్ర ఆర్థిక పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పుట్ట మధు ఆవిష్కరించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మంథని సర్పంచ్ పుట్ట శైలజ, మంథని ఎంపీపీ ఏగోళపు కమల, మంథని, కాటారం, మల్హార్ జడ్పీటీసీలు మూల సరోజన, చల్లా నారాయణరెడ్డి, గోనె శ్రీనివాసరావు, మంథని, కాటారం కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆకుల కిరణ్, లింగంపల్లి శ్రీనివాసరావు, పీట్ల మంజుల గోపాల్, సింగిల్ విండో చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పుట్ట మధు

రామగిరి: మండలంలోని బేగంపేట గ్రామంలో పేదలకోసం నిర్మించ తలపెట్టిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లకు ఎమ్మెల్యే పుట్ట మధు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి సొంత గృహం ఈ బృహత్తర పథకం ద్వారా నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కెక్కర్ల సదానందం, ఎంపీటీసీ బుర్ర పద్మ, గ్రామ సమన్వయ సమితి కన్వీనర్ కొట్టె ప్రభాకర్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శంకర్, నాయకులు గాజుల ప్రశాంత్, తాళ్లపెల్లి నరేష్, తిప్పని సురేష్, బేతు కనకయ్య, గోగుల సంతు, పిడుగు సంతుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంపల్లి మీదుగా తాడిచర్లకు ఆర్టీసీ బస్సు



తాడిచర్ల మానేరు నుంచి వెళ్తున్న బస్సు

ముత్తారం: మంథని నుంచి ఖమ్మంపల్లి మీదుగా తాడిచర్ల గ్రామానికి ఆర్టీసీ బస్ నడుస్తుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఖమ్మంపల్లి-తాడిచర్ల మానేరుపై వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కాగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వంతెన పక్కనుంచే కంట్రాక్టర్ మట్టి రోడ్డు పోయాగా, మంథని నుంచి ఖమ్మంపల్లి మీదుగా తాడిచర్లకు ఆర్టీసీ బస్‌ను నడపిస్తున్నారు. దీంతో తాడిచర్ల గ్రామ ప్రజలకు దాదాపు 14కిలో మీటర్ల దూరభారం తుగ్గుతుంది. కాగా ప్రతి రోజు ఉదయం నుంచి 5 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు రెండు బస్సులు దాదాపు పది ట్రిప్పులు నడుస్తాయని మంథని ఆర్టీసీ డీపో మేనేజర్ మల్లేశం వెల్లడించారు. అలాగే తాడిచర్ల నుంచి ఖమ్మంపల్లి మీదుగా హైదరాబాద్‌కు కూడా తెల్లవారు జామున 4 గంటలకు, తాడిచర్ల నుంచి వరంగల్‌కు బస్సు నడుస్తుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అంబరాన్నంటిన 'కొత్త' సంబురాలు



ముగ్గులు వేస్తున్న మహిళలు

మంథని రూరల్: పాత సంవత్సరానాకి బైబై చెబుతూ.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. ఆదివారం రాత్రి నుంచే సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకూ 2017 సంవత్సరంలో జరిగిన మంచీచెడులను నెమరు వేసుకుంటూ కొత్త 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు వేర్వేరుగా సంబురాలను జరుపుకున్నారు. సోమవారం సాయంత్రం వరకూ కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఒకరినొక్కరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అర్ధరాత్రి తర్వాతనుంచే మహిళలు గుమ్మం ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అందంగా ముగ్గులు వేసి అలంకరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రతి చోట నూతన సంవత్సర సందడి కనిపించింది. అర్ధరాత్రి వరకూ ప్రార్థనలు చేసి చర్చిల్లో కేక్‌లను కట్ చేశారు. అదే విధంగా ప్రవేటు పాఠశాలలు, ఇతర కార్యాలయాల్లో సైతం ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచే ఆలయాల్లో కొత్త సంవత్సర శోభ కనిపించింది. ప్రజలు ఆలయాలు, చర్చిలకు వెళ్లి ప్రత్యేక పూజలు, ప్రార్థనలను చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను సంఘాల ప్రతినిధి అంకరి కుమార్, పాస్టర్లు పల్లె మాణిక్యం, అజ్మీరా దయారాజ్, మంథని నవీన్, మంథని మార్క్, మంథని నవీన్, శ్యాంప్రసాద్, సంఘ పెద్దలు ఎంకె జోసఫ్, రణవీర్, ప్రసాద్, అందె రమేష్, ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, మల్లారెడ్డి, జాన్, యోసేపు, రవి, ప్రశాంత్, రవి కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యువకులు ఉన్నారు.



చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

ముత్తారం: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అడవిశ్రీరాంపూర్ చౌరస్తా వద్ద, ఓడేడు, అడవిశ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, కేశనపల్లి, మైదంబండ, లక్కారం, మచ్చుపేట, సీతంపేట, పారుపల్లి, తదితర గ్రామాల్లో యువకులు ఉత్సహంగా వేడుకలను నిర్వహించారు. కేక్ కట్‌చేసి ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. ముత్తారం కల్వరి క్రిస్తు చర్చిలో క్రైస్తవులు ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ మస్తన్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించారు. మండల ప్రజలకు ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు పుష్పలత, సుదర్శన్, చర్చి సభ్యులు అనీల్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, సంపత్, జశ్వా, రాజ్ కుమార్, యూత్ సభ్యులు రాపెల్లి మల్లేశ్, లక్కేపుర్ నరేష్, లింగం రాకేష్, గుండెవేని ప్రసాద్, నూనెటి మధూకర్ తదితరులు పాల్గొన్నారు.






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్





'24గంటలు' సక్సెస్

- వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా
- అధికారికంగా విజయవంతం
- పర్యవేక్షిస్తున్న అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు

రైతుల బాధలు తెలిసిన సీఎం



రైతుల బాధలు తెలిసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్. అందువల్లనే రైతుల పక్షాన నిలిచి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రైతుల కోసం మన రాష్ట్రంలో ఉన్న పథకాలు మరెక్కడా ఏ ప్రభుత్వమూ చేపట్టడం లేదు. మాలాంటి రైతులందరూ ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారు.

- చిలుక నర్సింహారెడ్డి, రైతు

ఉచిత విద్యుత్ సాహస నిర్ణయం



రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా సాహసమైంది. ఈ విషయమై ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తెలంగాణ వైపు చూస్తున్నాయి. గత 57 ఏళ్ల కాలంలో ఏనాడూ ఏ ప్రభుత్వాలు ఇలాంటి పథకాలు రైతుల కోసం పెట్టలేదు.

- అంచె మల్లారెడ్డి, రైతు

సీఎంకు రుణపడి ఉంటాం



రైతులకు 24 గంటలపాటు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం వల్ల ఎంతో పయోగంగా ఉంటుంది. ఇంత మంచి నిర్ణయం తీసుకున్నందుకు మేమంతా ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం. కరెంటును అందుబాటులోకి తెచ్చినట్లుగా నీటిని పూర్తి స్థాయిలో అందిస్తే ఏడాదికి మూడు పంటలు తీసే అవకాశం ఉంటుంది.

- శేఖర్ రెడ్డి, రైతు

కరెంటు కష్టాలు తొలిగినట్లే..



ఇన్నేళ్లుగా కరెంటు కోసం కష్టపడ్డం. తెలంగాణ వచ్చినంక మా బతుకులు మారుతున్నయి. రోజంతా కరెంటు ఇస్తానన్న కేసీఆర్ మాటలు రైతుల్లో సంతోషాన్ని నింపుతున్నయి. రైతు బిడ్డ కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

- గోపాల్ రావు, గంభీరావుపేట

చాలా సంతోషంగా ఉంది



రెండు పంటలకు పెట్టుబడి అందించనున్న సర్కారు మళ్లీ 24 గంటలు కరెంటు ఇస్తామనడంతో సంతోషంగా ఉంది. కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని బాగున్నాయి. తెలంగాణలో మాకు మంచి రోజులు వస్తున్నాయ్.

- ఉప్పుల పెద్దనర్సయ్య, వీర్నపల్లి

రైతులకు ఎంతో మేలు



వ్యవసాయానికి 24 గంటల కరెంటియ్యడంతో మాలాంటి రైతులకు ఎంతో మేలు జరుగుతది. రైతులు ఏ టైంకన్నా బావి కాడికెళ్లి, కరెంట్ మోటార్ పెట్టుకోవచ్చు. రోజంతా కరెంట్ ఉండడంతో బావిలో నీళ్లున్నప్పుడే మోటార్ ఆన్ చేసి పొలానికి నీళ్లు పారించవచ్చు.

- ఒరుగల పెద్ద ఎల్లయ్య రైతు, బొమ్మారెడ్డిపల్లి- ధర్మారం

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో డిసెంబర్ 29 నుంచే వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు సరఫరా విజయవంతంగా కొనసాగుతున్నది. ఆ రోజు తెల్లవారు జాము 4.00 గంటల నుంచి రైతులకు అందుబాటులోకి వచ్చింది. సరఫరాలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పరిష్కరించుకునేందుకు వీలుగా మూడు రోజుల ముందు నుంచే సరఫరా చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ మూడు రోజులు ఎలాంటి ఇబ్బందులూ ఎదురు కాకపోవడంతో సోమవారం నుంచి అధికారికంగా సరఫరా చేస్తున్నారు. గత వానాకాలం సీజన్‌లో జూలై 18 నుంచి నవంబర్ నెలాఖరు వరకు నిరంతర సరఫరా చేసిన అనుభవం ఉమ్మడి జిల్లా అధికారులకు ఎంతో ఉపయోగ పడిందని ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ మాధవ రావు అభిప్రాయపడ్డారు.

హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో విద్యుత్ సంక్షోభాలను ఎదుర్కొన్న రైతులకు ప్రస్తుతం ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే విద్యుత్‌ను వాడుకునే అవకాశం రావడంతో ఎంతో సంతోషిస్తున్నారు. విద్యుత్ కోతలు అమలులో ఉన్న సమయంలో రాత్రనకా పగలనకా పొలాల వద్దనే పడిగాపులు పడిన రైతులు ఎందరో విద్యుత్ షాక్‌లు, పాము కాట్లకు బలైపోయారు. అప్పటి చీకటి రోజులు ప్రస్తుతం గుర్తు చేసుకుంటున్నారు. ఇందుకు భిన్నంగా ఇప్పుడు శాశ్వత నిరంతర విద్యుత్ పొందుతుండడంతో రైతుల సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు, రైతు సమన్వయ సమితులు, మార్కెట్ కమిటీల ప్రతినిధులు సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ తమకు ఇచ్చిన హామీని కూడా నెరవేర్చుతున్నారని ఆయన చిత్రపటాలకు గ్రామ గ్రామాన క్షీరాభిషేకాలు చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు.



శంకరపట్నం: కేశవపట్నంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

పర్యవేక్షిస్తున్న విద్యుత్ అధికారులు

నిరంతర విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైనా వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతేడాది వానా కాలం సీజన్‌లో ప్రయోగాత్మకంగా నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసిన అనుభవం ఇపుడు శాశ్వత నిరంతర విద్యుత్తు సరఫరాలో ఉపయోగపడుతోందని అధికారులు చెబుతున్నారు. గత వానా కాలం సీజన్‌లో రోజుకు 16 మిలియన్ యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినా ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సరఫరా చేయగలిగారు. ప్రస్తుతం మూడు రోజులుగా జరుగుతున్న నిరంతర విద్యుత్తు సరఫరాలో 15.8 మిలియన్ యూనిట్ల వినియోగం దాటడం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని ఎస్ఈ మాధవరావు స్పష్టం చేశారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా ఉండే తమ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన రైతులను కోరుతున్నారు.



మల్లాపూర్‌లో..

సీఎంకు రుణపడి ఉంటాం..



ఇన్నాళ్లు కరెంటు కోతలతో కష్టాలు పడ్డం. కేసీఆర్ సారు రైతులకు కరెంట్ గురించి ఎలా మేలు చేయాల్నోనని ఆలోచించిండు. గిప్పుడు మాకు 24గంటల కరెంటు ఇస్తున్నడు. కొత్త సంవత్సరం నుంచి రోజంతా కరెంట్ ఇచ్చుడు మొదలు పెట్టిండు. ఇక నుంచి సీఎం సారు కేసీఆర్‌కు రైతులంతా రుణపడి ఉంటరు.

- మక్కపల్లి ఓదయ్య, రైతు, బొమ్మారెడ్డిపల్లి, ధర్మారం

24గంటలు సంబురాలే..



ప్రభుత్వ నిర్ణయంతో ఇక నుంచి రైతులకు 24 గంటలు సంబరమే. సీఎం కేసీఆర్ రైతుల గురించి మంచి నిర్ణయం తీసుకున్నడు. రోజంతా కరెంట్ ఇవ్వటం అంటే మామూలు విషయం కాదు. గిది వరకు కరెంట్ ఎప్పుడు వస్తుందో? ఎప్పుడు పోతుందో తెల్వదు. ఏళ్ల తరబడి రైతులు కరెంట్‌తో బాధలు పడ్డరు. ఇప్పుడు ఆ బాధలు తప్పినయి. రైతులు ఇక నుంచి ఆనందంగా ఉంటరు.

- గుగులోతు చంద్రనాయక్ రైతు, కొత్తపల్లి, ధర్మారం

రాత్రి బాధలు తప్పుతయ్



మన తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇచ్చి మంచి పని చేసింది. ఇక నుంచి రాత్రి సమయంలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే బాధలు తప్పుతయ్. రాత్రి పూట కరెంట్ మోటార్ల వద్దకు రైతులు వెళ్లినప్పుడు ఎన్నో బాధలు ఉండేవి. అప్పుడు వ్యవసాయ బావుల కింద పంటలు పండించుకునుడు ఎంతో ఇబ్బంది ఉండేది. కానీ ఇప్పుడు మన ప్రభుత్వ ఆ బాధలను తీర్చడం ఎంతో ఆనందం.

- భూక్యా రాజేశం నాయక్ రైతు, కొత్తపల్లి, ధర్మారం

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్యా కళామందిర్ - నెక్కొండ
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా - కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర - మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల - భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస - దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర - సింధనూర్
శివ - కొప్పల్
సవిత - దేసాయి క్యాంప్
అపర్ణ - మాన్వి
ఆనంద్ - దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ - పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్ - కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్ - మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN రాధిక - కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00



బసంత్‌నగర్ అయ్యప్ప ఆలయంలో పూజలు చేస్తున్న ఆర్టీసీ చైర్మన్



- కన్నుల పండువగా ఊరేగింపు
- తరలివచ్చిన స్వాములు, భక్తులు, ప్రత్యేక పూజలు

అయ్యప్ప ఆలయం వద్ద అన్నదానంలో భక్తులు

వైభవంగా అయ్యప్ప రథయాత్ర



స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న స్వాములు

రామగుండం రూరల్: పట్టణంలో సోమవారం రాత్రి అయ్యప్ప రథ యాత్ర కన్నుపండువగా జరిగింది. పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం ఆలయంలో సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు. రాత్రి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పూలతో అలంకరించి, పట్టణంలో ఊరేగించారు. దారివెంట అయ్యప్ప స్వాములు నృత్యం చేశారు. ఇక్కడ గురుస్వాములు పిల్లి శివయ్య, రాములుగౌడ్, కట్కూరి అత్మలింగం, మధునయ్య, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ చైర్మన్ పూజలు..

పాలకుర్తి మండలం బసంత్‌నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం పడిపూజ జరిగింది. ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ హాజరై, పడి పూజను ప్రారంభించారు. అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములను అభినందించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని స్వాములకు హామీ ఇచ్చారు. పడిపూజ అనంతరం అన్నదానం నిర్వహించారు. ఇక్కడ ఎంపీపీ ఆడేపు రాజేశం, బసంత్‌నగర్, పాలకుర్తి, కన్నాల, ఈసాలతక్కళ్లపల్లి గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు ఉన్నారు.

280 మంది మందుబాబుల పట్టివేత

కరీంనగర్ క్రైం: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో 280 మంది పట్టుబడ్డారు. వీరిని మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నారు. 244 ద్విచక్ర వాహనాలు, ఏడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించిన కేసుల్లో 67 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపిన 27 మంది మైనర్లకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

లేక్ పోలీసుల అదుపులో మరో12 మంది

మానేరు డ్యాం పరిసర ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న 12 మంది మందు బాబులను పట్టుకున్నామని లేక్ పోలీసుస్టేషన్ ఎస్‌ఐ రవి తెలిపారు. మంచిర్యాలకు చెందిన అసీఫ్, అలీంషేక్, సిద్దిపేట జిల్లా బెజ్జంకికి చెందిన బి శ్రీను, సాయికుమార కల్యాన్, కోనరావుపేటకు చెందిన కె శ్రీకాంత్, సప్తగిరి కాలనీకి చెందిన కిరణ్, రాంనగర్‌కు చెందిన యం. వంశీ, టంగుటూరుకు చెందిన కె రాంబాబు, హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన నాగార్జున, ప్రసాద్ పట్టుబడగా, వన్, టూటౌన్‌లో కేసులు నమోదు చేశారు.

'భీం కోరే గామ్' వేడుకలు

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో సోమవారం తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో భీం కోరే గామ్ యుద్ధ విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లాల కనక రాజు, నాయకులు గొడిశెల నర్సయ్య, తంబోజు శంకరయ్య, అంజయ్య, జెల్లి మల్లయ్య, వెంకటయ్య, సుగుణ, అరుణ, వెంకటమ్మ పాల్గొన్నారు.

ట్యాబ్‌లతో 'కల్తీ'లకు కళ్లెం

■ ఎప్పటికప్పుడు నేరస్థితి నివేదిక ■ ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్



ట్యాబ్‌ను చూపుతున్న సీఐ చంద్రశేఖర్

ఎల్లారెడ్డిపేట: గుడుంబా తయారీ, రవాణా, అమ్మకందారులపై, కల్తీ మద్యం విక్రయదారులపై కఠినంగా వ్యవహరించడానికే డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అకున్ సబర్వాల్ ఎక్సైజ్ అధికారులకు ట్యాబ్‌లు (పోర్టబుల్‌పీసీ)అందించినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ట్యాబ్‌లను చూపుతూ ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 138 ఎక్సైజ్ స్టేషన్లకు, 34 మంది సూపరింటెండెంట్లకు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ తన రహస్యనిధి ద్వారా ట్యాబ్‌లను కొనుగోలుచేసి అందించినట్లు తెలిపారు. వీటి ద్వారా రోజువారి నేర స్థితిగతుల నివేదికలు అందించాలని తెలిపారు. ఏక కాలంలో సమాచార మార్పిడి, వీడియో కాన్ఫరెన్స్ జరపడానికి, పనిలో వేగత్వం, కఠినత్వం కోసం ట్యాబ్‌లు అందజేశారన్నారు. ఎక్సైజ్ ఎస్‌ఐ స్వప్న, సిబ్బంది రవీందర్, స్రవంతి పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు చెక్కు అందజేత

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన అనాథ పిల్లలు గుంటి రజిత, స్వప్నకు టీటీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ. 2 వేల చెక్కును అందజేశారు. రెండేళ్ల పాటు నెలకు రూ. 2 వేలు చొప్పున నగదు అందించేందుకు టీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తానిపర్తి తిరుపతిరావు ముందుకు వచ్చారు. ఇక్కడ ఫౌండేషన్ బాధ్యులు పిట్టల భాస్కర్, కోల నాగరాజు, సంజీవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మంథని ఆర్డీఓ ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్డీఓ, స్వాములు

చొప్పదండి, నమస్తే తెలంగాణ: కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో మంథని ఆర్డీఓ, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో బైరం పద్మయ్య సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఆధ్వర్యంలో గొల్లపల్లి శ్రావణ్ గురుస్వామి నిర్వహించిన పడిపూజలో కన్నె స్వాములు పడిమెట్టించారు. అనంతరం స్వాములకు ఆర్డీఓ భిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీసభ్యుడు ఇప్పనపల్లి సాంబయ్య, స్వాములు పాల్గొన్నారు.

అధ్యయనానికి మన అధికారులు!


పాలీహౌస్‌లో సాగు చేస్తున్న పంటలు

కమాన్‌పూర్: డ్రిప్, పాలీహౌస్ పద్ధతులను ప్రపంచానికి పరిచయం చేసి, ఎడారి దేశంలో సిరులు పండిస్తున్న ఇజ్రాయెల్ దేశస్తులు, అనతికాలంలోనే సేద్యంలో నూతన ఒరవడి సృష్టిస్తున్నారు. మురుగు నీటిని శుద్ధి చేసి, వ్యవసాయానికి మళ్లించి అద్భుతంగా పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుండగా, ఈ క్రమంలో అక్కడి సాగు పద్ధతులను తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు పరిచయం చేసి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఈ క్రమంలో మన వ్యవసాయ అధికారులను స్టడీ టూర్ పేరిట అక్కడికి పంపించాలని ఇటీవలే నిర్ణయించగా, త్వరలో ఇజ్రాయెల్ వెళ్లనున్నారు. ఈ మేరకు తాజాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయం నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లా నుంచి మొత్తం 20 మంది వ్యవసాయ శాఖ అధికారుల, ఐదుగురు ఉద్యానవన శాఖ అధికారుల బృందం 'ఎక్స్‌ఫోజర్ విజిట్' పేరిట ఇజ్రాయిల్ దేశంలో పర్యటించనున్నారు. తక్కువ వర్షపాతం ఉన్న వాతావరణ పరిస్థితుల్లోనూ పంటలు సాగు, నీటి వనరుల సద్వినియోగం అక్కడ అమలవుతుండగా, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలన, అధ్యయనం చేయనున్నారు. అయితే జిల్లా నుంచి ఇజ్రాయెల్ దేశానికి వెళ్లే అధికారుల బృందంలో మొదట కొంత మందికే పాస్ పోర్టు ఉండగా, మిగతా వారికీ పాస్‌పోర్ట్ సమకూర్చాలని నిర్ణయించి, ప్రత్యేకంగా రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పాస్ పోర్ట్ మేళా నిర్వహించి అందించింది. అయితే అందరినీ ఒకే సారి కాకుండా విడతల వారీగా పంపించాలని నిర్ణయం జరుగగా, మొదటి విడతగా కొంత మందిని ఈ నెల మొదటి వారంలో పంపించనున్నారు. ఈ మేరకు జిల్లాకు అధికారుల పాస్‌పోర్ట్ నెంబర్లతో పాటు వివరాలను ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయశాఖకు పంపించారు.

ఇజ్రాయెల్ ఆదర్శం..!

ఆధునిక, సాంకేతిక పద్ధతులను ఉపయోగించి వ్యవసాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. గతంలో రాష్ట్రం నుంచి కొంత మంది అధికారులు మాత్రమే ఇజ్రాయెల్ వెళ్లారు. వారంతా ఉన్నతాధికారులే కావడంతో క్షేత్ర స్థాయిలో అక్కడి పద్ధతులను ఇక్కడి రైతులకు వివరించి, పూర్తిస్థాయిలో అవగాహన కల్పించలేకపోయారు. దీంతో ఈ సారి వ్యవసాయ శాఖ అధికారులందరినీ పంపించి ఆధునిక, సాంకేతిక పద్ధతులపై అధ్యయనం చేయించాలని సంకల్పించింది. దీంతో ఆయా మండలాల అధికారులు పరిశీలించిన విధానాలు, అంశాలను క్షేత్ర స్థాయిలో రైతులకు వివరించి చైతన్యం చేసే అవకాశాలుంటాయి. ఎడారి దేశం, నీటి వసతులు చాలా తక్కువగా ఉన్నప్పటికీ ఆధునిక, సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేసి అధిక పంట దిగుబడులు సాధిస్తున్నారు. డ్రిప్, పాలీ హౌస్ పద్ధతులతోపాటు శుద్ధి చేసిన మురుగు నీటితో సేద్యం చేస్తుండడం, అధునాతన విధానాలను ఉపయోగిస్తూ సాగు యావత్తు యాంత్రీకరణ చేపట్టడడం ఆ దేశ ప్రత్యేకత. ఈ విధానాలన్నింటిని తెలంగాణ రైతాంగానికి పరిచయం చేయనున్నారు.

పర్యటనకు వెళ్లేది వీరే..!

జిల్లాలోని 25 మంది పర్యటనకు వెళ్లనున్నారు. వారిలో తిరుమల్ ప్రసాద్ (డీఏవో), ఆర్.శ్రీనివాస రాజు (ఏడీఏ శిక్షణ,- డీఏవో కార్యాలయం), ఎండీ జాకీర్‌అలీ(ఏడీఏ-పెద్దపల్లి), ఎం వినయ్ భాస్కర్ (ఏడీఏ-మంథని), జీ. పాతిభ సులక్షణ (ఏవో టెక్నికల్-డీఏవో కార్యాలయం), ఈ అనిత (ఏవో, టెక్నికల్-డీఏవో కార్యాలయం), కే ప్రకాశ్(ఎంఏవో -పెద్దపల్లి), జే. సురేందర్(ఎంఏవో- సుల్తానాబాద్), టీ కమలాకర్(ఎంఏవో-శ్రీరాంపూర్), డీ నాగరాజు (ఎంఏవో-ఓదెల), టీ చేతన (ఎంఏవో- జూలపల్లి), డీ సాయిశాంతన్ కుమార్ (ఎంఏవో-ధర్మారం), కే డేవిడ్‌రాజ్ (ఎంఏవో-ఎలిగేడ్), కే అలివేని (ఎంఏవో-రామగుండం), టీ స్పందన(ఎంఏవో-పాలకుర్తి), బీ రాంబాబు (ఎంఏవో-అంతర్గాం), కే యోగిత(ఎంఏవో-మంథని), సీహెచ్. శ్రీకాంత్ (ఎంఏవో - ముత్తారం), బండి ప్రమోద్ కుమార్ (ఎంఏవో- కమాన్‌పూర్), బీ మోహన్ (ఎంఏవో - రామగిరి) పర్యటనకు వెళ్లనున్నారు. అలాగే దేవేందర్‌రావు (జిల్లా ఉద్యానవన శాఖ అధికారి)తో పాటు జ్యోతి (పెద్దపల్లి క్లస్టర్), శ్రీకాంత్ (రామగుండం క్లస్టర్), సోమశేఖర్(మంథని క్లస్టర్), బీ మల్లయ్య(జూలపల్లి, ఎలిగేడ్ క్లస్టర్) సైతం పర్యటనకు వెళ్లే అవకాశాలున్నాయి.

ఇజ్రాయిల్ విధానాలు అమలు చేస్తాం..



ఇజ్రాయెల్ దేశంలోని ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించే దిశగా చర్యలు చేపట్టేందుకే ప్రభుత్వం ఈ పర్యటనకు పంపిస్తున్నది. అక్కడి విధానాలను అధ్యయనం చేసి క్షేత్ర స్థాయిలో ఇక్కడ అమలు చేసే విధంగా ప్రణాళికలను రూపొందిస్తాం. ఈ నెల మొదటి వారంలో పర్యటనకు వెళ్లే అవకాశముంది.

- తిరుమల్ ప్రసాద్, డీఏఓ

మంచి ఫలితం ఉంటుంది..



వ్యవసాయ అధికారుల క్షేత్ర స్థాయి పర్యటన, అధ్యయనంతో మరింత అవగాహన వస్తుంది. ఆ విధానాలను మన రాష్ట్రంలో అవలంభిస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఆధునిక పద్ధతులతో రైతాంగానికి మేలు చేయడంలో భాగంగా ప్రభుత్వం పర్యటనకు పంపిస్తుండడం మంచి పరిణామం.

- బండి ప్రమోద్‌కుమార్, ఏఓ, కమాన్‌పూర్

ఒకరి ఆత్మహత్య

ఓదెల : మండలంలోని రూపునారాయణపేట గ్రామానికి చెందిన రైతు దుబాసి రమేశ్(41) ఆత్మహత్య చేసుకున్నట్లు పొత్కపల్లి ఎస్ఐ ఓంకార్‌యాదవ్ తెలిపారు. రమేశ్ ఆదివారం రాత్రి పురుగులమందు తాగగా, గమనించిన కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ దవాఖానకు తరలిస్తుండగానే మార్గమధ్యలో మృతి చెందినట్లు పేర్కొన్నారు. రమేశ్ భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

చికిత్స పొందుతూ మృతి

సుల్తానాబాద్ రూరల్ : మానకొండురు మండలం వేగురుపల్లి గ్రామానికి చెందిన మందల శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో మృతి చెందిన్నట్లు ఏఎస్ఐ రవీందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పూసాల గ్రామపంచాయతీ పరిధిలోని శాస్త్రీనగర్ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని రాజీవ్ రాహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు.

రైతుల అభివృద్ధికి పాటు పడాలి


మాట్లాడుతున్న గోలి మధుసూదన్‌రెడ్డి

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : భారతీయ జనతా పార్టీ రైతుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారి అభివృద్ధికోసం పని చేయాలని కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ ఆవరణలో సోమవారం భారతీయ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు గోలి మాట్లాడుతూ.. రైతులకు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య, ప్రధాన కార్యదర్శి కుంట రాజేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి మెడగోని శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ పిన్నింటి రాజు, పెద్దపల్లి మండల అధ్యక్షుడు పల్లె సదానందంతో పాటు అన్ని కిసాన్ మోర్చ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ నాయకులు పర్శ సమ్మయ్య, సీలారపు రమేశ్, ఎంచర్ల కనుకయ్య, రైతులు ఉన్నారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

ఎలిగేడు : మండలంలోని పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను మంగళవారం నుంచి ఈ నెల 10 వరకు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి జి. సురేశ్ గౌడ్ సోమవారం తెలిపారు. 2న ధూళికట్ట, 3న ర్యాకల్‌దేవుపల్లి, 4న లోకపేట, 5న నర్సాపూర్, 6న శివపల్లి, 8న సుల్తాన్‌పూర్, 9న బురహాన్‌మియాపేట, 10న ఎలిగేడులో పాడి పశువులకు టీకాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. పాడి పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి కోరారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

తగినంత బొగ్గు సరఫరాకు సిద్ధం

■ ప్రభుత్వానికి అండగా నిలబడదాం
■ ఓబీ తొలగింపు, బొగ్గు రవాణాపై హర్షం

(మంచిర్యాల ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి సంస్థ సిద్ధంగా ఉందని సీఎండీ శ్రీధర్ తెలిపారు. లక్ష్యసాధనకు సింగరేణీయులు మరింత తగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల కాల వ్యవధిలో సంస్థ సాధించిన ప్రగతిపై ఆయన సంస్థ ఉన్నతాధికారులతో హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతేడాది కన్నా బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపులో సంస్థ పురోగతి సాధించడం పై హర్షం వ్యక్తం చేశారు. బొగ్గు ఉత్పత్తి మరింతగా పుంజుకోవాలని ఆకాంక్షించారు.

తొమ్మిది నెలల కాలానికి...

గత 2016 డిసెంబర్ నాటికి సింగరేణి సంస్థ 427 టన్నుల బొగ్గు రవాణా చేయగా, ఈ ఏడాది డిసెంబర్ నాటికి తొమ్మిది శాతం అదనంగా 467 లక్షల తరలించింది. అలాగే 2016 డిసెంబర్ నాటికి 221.7 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించగా, ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరుకు 28 శాతం వృద్ధితో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించిందన్నారు.



మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ

డిసెంబర్‌తో ముగిసే తొమ్మిది నెలల కాలానికి బొగ్గు రవాణా, ఓబీ తొలగింపు లక్ష్యాలను కూడా సాధించి కంపెనీ వార్షిక లక్ష్యాల దిశగా పరుగులు పెడుతుందని వివరించారు. తొమ్మిది నెలల కాలానికి బొగ్గు రవాణా లక్ష్యం 461 లక్షల టన్నులు కాగా, కంపెనీ 101 శాతంతో 467 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే ఇదే కాలానికి ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యం 257.60 మిలియన్ క్యూబిక్ మీటర్లు కాగా, కంపెనీ 110 శాతం వృద్ధితో 282.98 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి దాకా తొమ్మిది నెలల కాలంలో 419 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని కంపెనీ సాధించిందని వివరించారు. ఉత్పత్తి రవాణాలు వేగం పుంజుకుంటున్న నేపథ్యంలో డిసెంబర్ 27వ తేదీన ఈ ఆర్థిక సంవత్సరంలో సరికొత్త రికార్డుగా కంపెనీ 2,12,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2,16,000 టన్నుల రవాణా చేసిందని సీఎండీ చెప్పారు.

కొరత రాకుండా శ్రమించాలి..

ఇదే ఒరవడితో మిగతా 90 రోజుల కాలంలో రోజూ 2.33 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2,14 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయాలని సీఎండీ పేర్కొన్నారు. నిర్దేశించుకున్న బొగ్గు లక్ష్యాలను సాధించాలని సింగరేణీయులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా ప్రకటించిన నేపథ్యంలో సింగరేణితో బొగ్గు సరఫరా ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఇతర పరిశ్రమలకు ఏ మాత్రం బొగ్గు కొరత రాకుండా శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

■ ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు సుచిత్రరాణి విజయబాబు

యైటింక్లయిన్‌కాలనీ : సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా ఎదగాలని ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు సుచిత్రరాణి విజయబాబు ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం జీఎం విజయబాబుతో కలిసి స్థానిక సేవా సమితిలో కేక్ కట్ చేసి మాట్లాడారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కోర్సులైన టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్‌లపై శిక్షణ ఇస్తున్నామని వివరించారు. కోర్సులు మహిళల అభివృద్ధికి దోహదపడుతున్నాయని చెప్పారు. కొందరు మహిళలు దుకాణాలు పెట్టుకొని జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. కార్మిక కుటుంబాల విజ్ఞాపణ మేరకు స్పోకెన్ ఇంగ్లిష్ తదితర కోర్సులు ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కె.రవీందర్, మంజరీ రవీందర్, వాణి రమేశ్, డీవైపీఎం రాజేంద్రప్రసాద్, జి.సుజాతరాజేంద్రప్రసాద్, ఫ్యాకల్టీలు మెర్సీ, మంద మంజుల, విజయలక్ష్మి, వరలక్ష్మి, సరోజ, శ్రీలత, రాజేశ్వరి, పద్మ, సునిత, శిక్షణ మహిళలు పాల్గొన్నారు.



సేవా అధ్యక్షురాలితో ఫ్యాకల్టీ బృందం

సమష్టి కృషితోనే లక్ష్యసాధన

■ ఆర్జీ-2 జీఎం డబ్ల్యూ. విజయబాబు



కేక్ కట్ చేస్తున్న జీఎం

యైటింక్లయిన్ కాలనీ : డివిజన్ పరిధిలోని కార్మికుల, అధికారుల సమష్టి కృషితోనే డివిజన్‌లో లక్ష్యాలను అధిగమిస్తామని ఆర్జీ-2 జీఎం విజయబాబు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం ఆర్జీ-2 జీఎం కార్యాలయ ఆవరణలో, ఓసీపీ-3 కృషి భవన్, సీహెచ్‌పీ, వకీలుపల్లి గనుల్లో కేక్‌ను కట్ చేసి మాట్లాడుతూ, డిసెంబర్‌లో బొగ్గు, ఓబీ వెలికితీతలో కార్మికులు ఎంతో ప్రతిభ చూపారని వివరించారు. వారి కృషితోనే ఈ ఆర్థిక సంవత్సరంలో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ డివిజన్ లక్ష్య సాధన కోసం మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరి సహాయ, సహకారాలతో ఆర్జీ-2ను నంబర్1గా నిలిపిందని చెప్పారు. ఏమైనా సమస్యలుంటే కార్మికులు, కార్మిక సంఘాలు తమతో కలిసి పరిష్కరించుకోవాలని కోరారు. అందరం స్నేహపూర్వకంగా సంస్థ కోసం పని చేసినప్పుడే మరింత అభివృద్ధి సాధిస్తుందని వివరించారు. ఇదే ఒరవడిని కనబరిస్తే నిర్దేశిత లక్ష్యం 66.03 మిలియన్ టన్నుల ఉత్పత్తి పెద్ద కష్టం ఏమీ కాదన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కొండమీది రవీందర్, డీజీఎం(ప) ఎన్‌వీ రావు, డీజీఎం(సి) రామకృష్ణ, పీఎం అరవిందరావు, డీవైపీఎం జీ.రాజేంద్రప్రసాద్, ఎస్ఎస్ఓ జానకిరామారావు, ఓసీపీ-3లో ప్రాజెక్టు అధికారి రమేశ్, మేనేజర్ వెంకటయ్య, పీతల దుర్గాప్రసాద్, డీవైఎస్ఈ సదానందం, సంక్షేమాధికారి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

గనులపై..

గోదావరిఖని: ఆర్జీ-1,2 పరిధిలోని వివిధ గనులపై నూతన సంవత్సర వేడుకలను ఘనంగా చేసుకున్నారు. జీడీకే-7 ఎల్ఈపీ గనిపై ఆర్జీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, జీఎం విజయబాబు హాజరై కేక్ కట్ చేసి కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ గనిలో త్వరలోనే 2 ఎస్డీఎల్ యంత్రాలను ప్రవేశపెడుతున్నట్లు జీఎం తెలిపారు. అనంతరం కార్మికులకు ఎస్ఎల్‌పీ పదోన్నతి పత్రాలను పంపిణీ చేశారు. ఇక్కడ ఏజెంట్ కరుణాకర్, మేనేజర్ నర్సింహారావు, రాజేందర్ రెడ్డి, వంశీధర్, రామకృష్ణ, పెంచలయ్య, టీబీజీకేఎస్ నాయకులు కొప్పుల స్వామి, ప్యారేమియా, శ్రీనివాస్‌రెడ్డి, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి ఓసీపీలోని సైట్‌ఆఫీసులో చేపట్టిన వేడుకలో ఆర్జీ-1 జీఎం హాజరై కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఇక్కడ పీఓ నరేందర్, ఇంజినీర్ యాదయ్య, మేనేజర్ గోవిందరావు, సేఫ్టీ ఆఫీసర్ తిరుపతి, రాఘవేందర్, విజయ్ సందీప్ ఉన్నారు.

ఓసీపీ-3 పంప్‌హౌస్‌లో...

ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 పంప్‌హౌస్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పీఓ రమేశ్ హాజరై కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ బండి వెంకటయ్య, దుర్గప్రసాద్, మనోజ్‌కుమార్, ఇంజినీర్ వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో మజ్దూర్ యూనియన్ ధర్నా



రామగుండంలో ఆందోళన చేస్తున్న నాయకులు

రామగుండంరూరల్: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వేస్టేషన్‌లో కార్మికులు సోమవారం ధర్నా చేశారు. రన్నింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి అన్ని క్యూబుకింగ్ ఆఫీసుల ఎదుట ధర్నాకు ఆలిండియా రైల్వేమెన్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. రామగుండం బ్రాంచ్‌లో అసిస్టెంట్ డివిజన్ సెక్రెటరీ రవీందర్ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. 7వ వేతన సంఘం సిఫార్సులకు అనుగుణంగా రన్నింగ్ సిబ్బందికి కొత్త మైలేజీ రేట్లు చెల్లించాలని, సిగ్నల్ ఫాస్ట్ ఎట్ డేంజర్‌పై పనిష్‌మెంట్స్ మార్చాలని, డ్రైవర్లు, అసిస్టెంట్ డ్రైవర్లకు పనిముట్లు మోసుకెళ్లమని ఇచ్చిన ఆర్డర్లు వెనక్కు తీసుకోవాలని కోరారు. రన్నింగ్ సిబ్బంది 36 గంటలలోపు హెడ్ క్వార్టర్స్ తీసుకురావాలని, అసిస్టెంట్ లోకో పాయిలెట్స్‌కి రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. ఆందోళనలో రామగుండం బ్రాంచ్ పరిధిలోని పలు రైల్వేస్టేషన్ల రన్నింగ్ స్టాఫ్ ఉన్నారు.

పుట్టిన రోజు వేడుకలు

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: తిరుమలనగర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి ధానుక చంద్రమౌళి ☐ తన పుట్టిన రోజును అనాథ పిల్లల మధ్య చేసుకున్నారు. సోమవారం గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ ఆశ్రమంలో అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పిల్లలకు అన్నదానం చేశారు.

ఆర్జీ-1కు ₹139.44కోట్ల లాభం

గోదావరిఖని, నమస్తే తెలంగాణ : రామగుండం డివిజన్-1లో నవంబర్‌తో ముగిసిన 8నెలల కాలానికి ₹139.44కోట్ల లాభాలు సాధించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సింగరేణిలో పెద్ద డివిజన్‌గా ఉన్న ఆర్జీ-1లో అండర్‌గ్రౌండ్ గనులన్నీ నష్టాల్లో ఉన్నాయి. మేడిపల్లి ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు-4 మాత్రం భారీ లాభాల్లో ఉండడంతో ఆర్జీ-1 డివిజన్ లాభాల్లో కొనసాగుతున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన 66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్న క్రమంలో ఇప్పటి దాకా జరిగిన బొగ్గు ఉత్పత్తికి భారీగానే లాభాలు రావడంపై సంతోషం వ్యక్తమవుతున్నది. ఆర్జీ-1 డివిజన్‌లో ఏప్రిల్ నుంచి నవంబర్ దాకా 8నెలల్లో ₹139.44 కోట్ల లాభాలు ఆర్జించగా, అండర్‌గ్రౌండ్ గనుల్లో ₹221.90కోట్ల నష్టాలు చవిచూశాయి. ఇందులో జీడీకే-1,3 గనుల్లో ₹48.47కోట్లు, జీడీకే-2,2ఏ గనుల్లో ₹75.03కోట్ల నష్టాలు, జీడీకే-5 గనిలో ₹29.71కోట్లు, జీడీకే-11 గనిలో ₹68.67కోట్ల నష్టాలు నమోదయ్యాయి. ఇదిలా ఉంటే ఈ డివిజన్‌లో ఉన్న మేడిపల్లి ఓపెన్‌కాస్టు గనిలో మాత్రం భారీగా లాభాలు నమోదయ్యాయి. దీంతో ఈ డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ నష్టాలను పూడ్చి ఆర్జీ-1 డివిజన్ లాభాల్లోకి వచ్చింది. మేడిపల్లి ఓసీపీ-4లో ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు ముగిసిన 8నెలల కాలానికి గాను ₹361.34కోట్ల లాభాలు నమోదయ్యాయి. దీంతో ఆర్జీ-1 డివిజన్ లాభాలు ₹139.44 కోట్లుగా ఉన్నాయి. సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల దిశగా వెళ్తున్న క్రమంలో భారీగానే లాభాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. నవంబర్‌లో ఆర్జీ-1 డివిజన్‌లో లాభాలు నమోదయ్యాయి. నవంబర్‌లో ఆర్జీ-1లో ₹28.30కోట్ల లాభాలు వచ్చినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. నవంబర్‌లో అండర్‌గ్రౌండ్ గనులో ₹22.52కోట్ల నష్టాలు నమోదవ్వగా మేడిపల్లి ఓసీపీ-4లో సాధించిన లాభాలతో ఆర్జీ-1 లాభాల్లో నిలిచింది. జీడీకే-1,3 గని ₹5.87 కోట్లు, జీడీకే-2,2ఏ గనుల్లో ₹7.66కోట్లు, జీడీకే-5 గని ₹3.79 కోట్లు, జీడీకే-11 గని ₹5.19కోట్లు నష్టాలు చవిచూసిన క్రమంలో మేడిపల్లి ఓసీపీ-4 మాత్రం ₹50.83కోట్లు లాభాలను ఆర్జించింది. దీంతో ఈ డివిజన్‌కు నవంబర్‌లో లాభాలు వచ్చాయి.

తొమ్మిది నెలల్లో 88 శాతం

గోదావరిఖని, నమస్తే తెలంగాణ : సింగరేణి సంస్థలో ఏప్రిల్ 2017 నుంచి డిసెంబర్ దాకా ముగిసిన తొమ్మిది నెలల కాలానికి నిర్దేశిత లక్ష్యానికి 88 శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైంది. ఈ ఏడాది నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు ప్రయత్నాలు సాగుతున్న క్రమంలో ఇంకా వెనుకబడే ఉంది. డిసెంబర్‌లో 91శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైంది. డిసెంబర్‌లో సింగరేణి సంస్థలో 62,49,438 టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్ణయించగా 56,75,142 టన్నులు ఉత్పత్తి అయింది. గడిచిన 9నెలల్లో బొగ్గు ఉత్పత్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

ఏరియా	బొగ్గు ఉత్పత్తి లక్ష్యం	సాధించింది	శాతం
ఆర్జీ-3	45,70,000	54,91,281	120%
బెల్లంపల్లి	50,10,000	52,32,307	104%
మణుగూరు	47,25,600	48,80,809	103%
కొత్తగూడెం	68,36,000	66,74,538	96%
ఆర్జీ-1	45,66,100	43,44,775	95%
భూపాలపల్లి	27,05,700	23,98,927	89%
శ్రీరాంపూర్	39,85,000	33,71,995	85%
ఆర్జీ-2	53,78,000	44,72,371	83%
ఇల్లందు	40,70,000	28,32,043	70%
మందమర్రి	33,75,200	18,14,564	54%
అడ్రియాల	24,65,500	4,77,822	19%
మొత్తం	4,76,87,100	4,19,91,432	88%

ఆర్జీ-1 డివిజన్‌లో..

రామగుండం డివిజన్-1లో డిసెంబర్‌లో నిర్దేశిత లక్ష్యానికి గాను 100శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం విజయపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్జీ-1 జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన మాట్లాడారు. ఆర్జీ-1లో డిసెంబర్‌లో 5,55,700 టన్నుల లక్ష్యానికి 5,58,420 టన్నులు (100శాతం) సాధించినట్లు తెలిపారు. ఏప్రిల్ నుంచి డిసెంబర్ దాకా తొమ్మిది నెలల కాలానికి 45,66,100 టన్నుల లక్ష్యానికి 43,44,777 టన్నులు (95శాతం) సాధించినట్లు వివరించారు. మేడిపల్లి ఓసీపీ-4లో తొమ్మిది నెలల్లో 29,87,500 టన్నుల లక్ష్యానికి 32,63,440 టన్నులు (109శాతం) సాధించినట్లు పేర్కొన్నారు. డిసెంబర్‌లో మేడిపల్లి ఓసీపీ-4లో 3,77,200 టన్నుల లక్ష్యానికి గాను 4,43,774 టన్నులు (118శాతం) సాధించినట్లు తెలిపారు. ఓసీపీ-4లో సాధించిన బొగ్గు ఉత్పత్తితోనే నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధ్యమయ్యాయని వివరించారు.

రామగుండం
ntnews.com ntpdpl.com

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

■ ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణ
■ ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కేశోరాం వర్కర్స్‌క్లబ్‌లో కేక్ కట్‌చేస్తున్న కార్మికులు, కర్మాగారం అధికారులు

ఫెర్టిలైజర్‌సిటీ: అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ఆదేశించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సోమవారం టీఆర్ఎస్ శ్రేణులు గౌతమినగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 2018లో అందరికీ విజయాలు కలగాలని ఆకాంక్షించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కోరారు. ఇక్కడ టీఆర్ఎస్ నాయకులు సోమారపు అరుణ్‌కుమార్, పట్టణ కమిటీ కో-ఆర్డినేటర్ గుంపుల ఓదెలు, కార్పొరేటర్ దాసరి సావిత్రి, అధికార ప్రతినిధి మొగిళి, మంచికట్ల భిక్షపతి, నీరటి శ్రీనివాస్, రామారావు, మల్లేశం, అనిల్, రాజు, కిషన్‌రావు, శంకర్, రాజ్‌కుమార్, అజీం తదితరులు పాల్గొన్నారు.

రామగుండంరూరల్: రామగుండంలోని 1,2,49,50 డివిజన్లతోపాటు, పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలు, కేశోరాం సిమెంటు కర్మాగారంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పలు ఆలయాల్లో భక్తులు నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. 50వ డివిజన్‌లో కార్పొరేటర్ షమీమ్ సుల్తానా చర్చిలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బసంత్‌నగర్ స్టాఫ్‌క్లబ్‌లో కర్మాగారం ఉన్నతాధికారులు, ఉద్యోగుల కుటుంబీకులు, వర్కర్స్‌క్లబ్‌లో కార్మికుల కుటుంబీకులు ఘనంగా వేడుకలు చేసుకున్నారు. యువకులు, మహిళలు, పలు కాలనీల్లో, పార్టీ కార్యాలయాలు, సామాజిక సంఘు కార్యాలయం, బీ థర్మల్ కార్మికసంఘం కార్యాలయంలో వేడుకలు నిర్వహించుకున్నారు. కార్పొరేటర్లు బద్రి రజిత, నస్రీన్‌బేగం, కోదాటి ప్రవీణ్‌తోపాటు, పాలకుర్తి మండలంలో ఎంపీపీ ఆడెపు రాజేశం, జడ్పీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబురాల్లో పాలుపంచుకున్నారు.

మహిళలకు బహుమతుల ప్రదానం

అంతర్గాం: కుందనపల్లిలో ముగ్గులు వేసిన పలువురు మహిళలకు టీఆర్ఎస్ నాయకులు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దంపేట శంకర్ ఆధ్వర్యంలో ఇంటింటా ముగ్గుల సంబురాలు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి అందంగా ముగ్గులు వేసిన పలువురిని గుర్తించి వెండి లక్ష్మీగణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. మహిళలను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ముగ్గుల సంబురాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల సరస్వతి, మైసయ్య తదితరులున్నారు.

జ్యోతినగర్: పట్టణంలోని పలు వీధుల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా చేపట్టారు. 2017కు వీడ్కోలు పలికి అర్ధరాత్రి 12గంటల తర్వాత యువత న్యూఇయర్ కేక్ కట్ చేసి 2018కు ఘన స్వాగతం పలికారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఎన్టీపీసీ గుర్తింపు సంఘం నాయకులు టౌన్‌షిప్‌లోని యూనియన్ కార్యక్రమంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



నూతన సంవత్సర వేడుకల్లో యువత



ముగ్గులను పరిశీలిస్తున్న నాయకులు



చర్చిలో కేక్‌కట్‌చేస్తున్న కార్పొరేటర్ షమీమ్ సుల్తానా

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సమావేశం

జ్యోతినగర్: ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం సోమవారం నిర్వహించారు. కార్మికుల సమస్యలపై ఎన్టీపీసీ యాజమాన్యంతో 2014లో జేఏసీ సంఘాలు చేసుకున్న ఒప్పందం 2018 ఆగస్టుతో ముగియనుండడంతో మళ్లీ చాప్టర్ ఆఫ్ డిమాండ్లను ఎన్టీపీసీ యాజమాన్యానికి సమర్పించేందుకు చర్చించినట్లు జేఏసీ నాయకులు వివరించారు. సమావేశంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, బీఎంఎస్, ఐఎన్టీయూ సీ, హెచ్‌ఎంఎస్, టీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు నాంసాని శంకర్, ఆర్ లక్ష్మణ్, చిలుక శంకర్, శ్రీనివాస్, తిరుపతి, సత్యం, స్వామి, జయసింహా తదితరులున్నారు.

కేశోరాం వర్కర్స్ క్లబ్ ఎన్నికలు



నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థులు

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారం వర్కర్స్‌క్లబ్ ఎన్నికలు ఈ నెల 8న నిర్వహించనున్నట్లు కర్మాగారం అధికారులు కర్ణకంటి సదానందం తెలిపారు. క్లబ్ కార్యదర్శి పదవికి బరిలో ఉండే అభ్యర్థులు సోమవారం ఎన్నికల అధికారి సదానందానికి నామినేషన్ పత్రాలు అందజేశారు. కర్మాగారం పర్మినెంటు, కాంట్రాక్టు, ట్రెయినింగ్ కలిపి మొత్తం 491 మంది కార్మికులు క్లబ్ పరిధిలో పనిచేస్తున్నారు. ఈ నెల 8న చేపట్టనున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. రెండేళ్లపాటు కర్మాగారం ఆధ్వర్యంలో వర్కర్స్ క్లబ్‌లో జరిగే సంక్షేమ కార్యక్రమాలు క్లబ్ కార్యదర్శి సమీక్షిస్తారు. ప్రస్తుత కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, కార్మికులు శ్యామ్‌సుందర్‌రెడ్డి, కచ్చపాక తిరుపతి నామినేషన్లు దాఖలు చేశారు.

రాజీవ్‌రహదారిపై ఆటో బోల్తా

పాలకుర్తి: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద సోమవారం ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో పలువురికి గాయాలయ్యాయి. గోదావరిఖని తిలక్‌నగర్ చెందిన మందల ప్రభాకర్ ద్విచక్ర వాహనంతో రోడ్డు క్రాస్ చేస్తుండగా గోదావరిఖని నుంచి పెద్దపల్లి వైపు వేగంగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనాన్ని ఢీకొని బోల్తాపడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న బడుగు రాజయ్య, బడుగు ఎల్లమ్మ, బడుగు పద్మ, బడుగు చిన ఎల్లమ్మకు గాయాలయ్యాయి. గోదావరిఖని చెందిన వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు. బసంత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్డీఎల్ ఉత్పత్తిలో
ఆర్కే న్యూటెక్‌కు మొదటి స్థానం



కార్మికులు, అధికారులకు షీల్డ్ అందిస్తున్న శ్రీరాంపూర్ జీఎం సుభానీ

శ్రీరాంపూర్: సింగరేణి వ్యాప్తంగా 29 గనుల్లో శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గని ఎస్డీఎల్ ఉత్పత్తిలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని ఆర్కే న్యూటెక్ గనిపై మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ముందుగా గనిపై కార్మికులు, అధికారులు గని ఎస్డీఎల్ ఉత్పత్తిలో సింగరేణిలో మొదటి స్థానంలో నిలవడంపై సంబురాలు చేసుకున్నారు. ఏరియా జీఎం సయ్యద్ ఎం సుభానీ, డీవైజీఎం చిత్తరంజన్‌కుమార్, జాన్ ఆనంద్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి కార్మికులతో కలిసి ఆటా పాటల్లో పాల్గొన్నారు. అనంతరం ఎస్డీఎల్ ఉత్పత్తిలో మొదటి స్థానంలో నిలిచినందున జీఎం మేనేజర్ వెంగళరావు, ఏజెంట్ జాన్ ఆనంద్‌కు షీల్డ్ అందించారు. అభినందన సభలో జీఎం సుభానీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, కార్మికులు, అధికారులు సమష్టి కృషితోనే గని మొదటి స్థానంలో నిలిచిందని వివరించారు. కార్మికులు, అధికారులను అభినందించారు. 2018లో కూడా కార్మికులు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలనీ, ఉత్పత్తి, ఉత్పాదకతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం సత్యనారాయణ, సేఫ్టీ ఆఫీసర్ భిక్షమయ్య, ఈఈ చారి, మాధవ్, టీబీజీకేఎస్ నాయకులు వీరభద్రయ్య, డిండిగాల నర్సయ్య, కరుణాకర్‌రాజు, వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్‌సింగ్, అండర్‌మేనేజర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధుడి మృతదేహానికి అంత్యక్రియలు

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: అనారోగ్యం కారణంగా చనిపోయిన ఓ అనాథ వృద్ధుడి శవానికి దీనబంధు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అంత్యక్రియలు చేశారు. రమేశ్‌నగర్‌కు చెందిన మల్లయ్య (78) అనే వృద్ధుడిని ఆదరించేవారు లేకపోవడంతో స్థానికులు అమ్మ వృద్ధుల ఆశ్రమంలో చేర్పించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మల్లయ్య సోమవారం చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న దీనబంధు సంస్థ నిర్వాహకులు మద్దెల దినేశ్, రహ్మత్ పాషా ఆశ్రమానికి వెళ్లి ఆ వృద్ధుడి మృతదేహాన్ని లాంఛనప్రాయంగా గోదావరినది వద్ద గల శ్మశాన వాటికకు అంతిమ యాత్రగా తీసుకెళ్లి, ఖననం చేశారు. అంత్యక్రియలు జరిపిన వారిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో లింగాల హరికృష్ణ, దుర్గాప్రసాద్, ఆశ్రమ నిర్వాహకురాలు భాగ్య, సందీప్, సంధ్య, వినయ్ ఉన్నారు.



అంత్యక్రియలు చేస్తున్న దీనబంధు సంస్థ సభ్యులు

'ఎస్సీ, ఎస్టీ' క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఈడీ

జ్యోతినగర్: ఎన్టీపీసీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎన్టీపీసీ పరిపాలన భవనంలోఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబే సోమవారం ఆవిష్కరించారు. అనంతరం కమ్యూనికేషన్‌కు సంబంధించిన ఎన్టీపీసీ టెలీఫోన్ డైరీని కూడా ఈడీ ఉన్నతాధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీఎంలు రవీంద్ర, ఏకే జైన్, ఏజీఎం బాలసుందరం, రఫీక్ ఉల్ ఇస్లాం, దవాఖాన చీఫ్ మెడికల్ ఆఫీసర్ సశ్మిత డ్యాష్, నాయకులు రాజ నర్సయ్య, ముక్క సుదర్శన్, శ్యాంసుందర్, పంజ నర్సయ్య, రవికుమార్, వెంకటస్వామి ఉన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా సురేందర్

పాలకుర్తి: తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పాలకుర్తి మండలం ముంజపల్లికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు చొప్పదండి సురేందర్ నియామకమయ్యారు. తెలంగాణ మినిమమ్ వేజ్‌బోర్డు చైర్మన్ సామ వెంకట్‌రెడ్డి సూచన మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగసముద్రం పురుషోత్తం ఈ నియామకాన్ని చేపట్టారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి, నాగసముద్రం పురుషోత్తం, జిల్లా అధ్యక్షుడు మాదాసు సందీప్‌కు సురేందర్ కృతజ్ఞతలు తెలిపారు.



చొప్పదండి సురేందర్

సీఎంకు శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును పలువురు ప్రముఖులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో సింగరేణి సీఎండీ శ్రీధర్, టీఎస్‌టీఎస్ చైర్మన్ రాకేశ్, జడ్పీటీసీ సంధ్యారాణి ఉన్నారు. కాగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.






'నూతనో'త్సాహం!



కలెక్టరేట్: ఎమ్మెల్యే దాసరికి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ రాజయ్య, నాయకులు

- అంబరాన్నంటిన కొత్త సంవత్సర వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- మంత్రి ఈటలకు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు
- ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు, నాయకులు
- వేడుకల సందర్భంగా గట్టిబందోబస్తు నిర్వహించిన పోలీసులు

కలెక్టరేట్: 2017 సంవత్సరానికి వీడ్కోలు.. 2018కి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధ రాత్రి జిల్లా వ్యాప్తంగా ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రమే ప్రారంభమైన సంబురాలు అర్ధ రాత్రి దాకా కొనసాగాయి. నృత్యాలు చేస్తూ, సిద్ధంగా ఉంచుకున్న కేక్‌లను కట్ చేసేందుకు యువత కేరింతలు కొడుతూ చేసిన డ్యాన్సులు హోరెత్తించాయి. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుకుండా పెద్దపల్లి ఏసీపీ హబీబ్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ఎడ్ల మహేశ్, అద్దూరి రాములు పర్యవేక్షణలో సబ్ డివిజన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసులు నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఏసీపీ హబీబ్ ఖాన్ నేతృత్వంలో సీఐలు, ఎస్ఐలు ఎమ్మెల్యే ఇంటికి చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌ను ఎమ్మెల్యేతో కట్ చేయించి, స్వీట్లు తినిపించుకున్నారు. నియోజకవర్గంలో పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంథని నియోజకవర్గంలో పర్యటించి వస్తున్న రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను పెద్దపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కట్ల సతీశ్, కాల్వశ్రీరాంపూర్ జడ్పీటీసీ లంక సదయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు హబీబ్ ఉర్ రెహమాన్, కౌన్సిలర్ ఉప్పు రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ పాల రామారావు, సర్పంచులు అటికం శంకర్, అల్లం మహేందర్, సారయ్య, నాయకులు మర్కు లక్ష్మణ్, శ్రీగిరి శ్రీనివాస్, గజవెల్లి పురుషోత్తం, మేకల మల్లేశం యాదవ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎరుకల రమేశ్, తిప్పారపు దయాకర్, అంజయ్య గౌడ్, భీమోజు సురేందర్, తాడూరి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఆర్టీసీ చైర్మన్ సోమారపు, నాయకులు

ప్రజలకు చేరువ కావాలి: సీపీ

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను నియంత్రిస్తూ పోలీస్ సిబ్బంది ప్రజలకు చేరువ కావాలని సీపీ విక్రమ్ జిత్ దుగ్గల్ అన్నారు. ఈమేరకు సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు విజన్-2018 ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలనీ, అధికారులు, సిబ్బంది సమష్టిగా పని చేసి కమిషనరేట్ కీర్తి ప్రతిష్ఠలను మరింత పెంచాలన్నారు. ప్రజలతో మంచి సంబంధాలను పెంచుకోవాలనీ, కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. అనంతరం కమిషనర్‌కు అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ మంచిర్యాల డీసీపీ వేణుగోపాలరావు, ఖని సబ్ డివిజన్ ఏసీపీ అపూర్వరావు, అడిషనల్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఏఆర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, సీసీఎస్ ఏసీపీ చంద్రయ్యతోపాటు రెండు జిల్లాల పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. అలాగే నగరంలోని గాంధీనగర్‌లో చర్చిలో ఆదివారం రాత్రి జరిగిన నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనల్లో సీపీ పాల్గొని మాట్లాడారు. అనంతరం అమ్మపరివార్, ఆదరణ ఆశ్రమానికి చెందిన పిల్లల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. శాంతి సమాజ స్థాపన కోసం అన్నివర్గాలు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ, ఏసీపీ అపూర్వరావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, సీసీఎస్ ఏసీపీ చంద్రయ్య, వన్ టౌన్ సీఐ గజ్జి కృష్ణ, స్వచ్ఛంద సంఘాల సలహాదారుడు గాంధీ, రెవరెండ్ పాల్, నాగరాజు, సంధ్యమ్మ, లక్ష్మీ, కరణ్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఫెర్టిలైజర్‌సిటీ: మాట్లాడుతున్న సీపీ



కలెక్టరేట్: మంత్రి ఈటలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్



కలెక్టరేట్: ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు



మంథని రూరల్: బాలికల హాస్టల్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మధు



గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కోలేటి